మెరుగైన వైద్య సేవలందించాలి

-జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్

చిన్నశంకరంపేట, జనవరి 28, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేట పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రక్తపరీక్షల గది, మందుల గది, ఇన్‌పేషంట్ వార్డు, బెడ్స్, టాయిలెట్స్, వ్యాక్సినేషన్‌ను ఆయన పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది వస్తున్నారో, ఈనెలలో ఎన్నిడెలివరీల లక్ష్యం ఉందో, ఎన్నిచేశారో అని మండల వైద్యాధికారిణి సాయిసింధూను అడుగగా ఇప్పటిదాకా 2పూర్తిచేశామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికివచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు గ్రామాల్లోపర్యటించి జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి వారికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

స్థానికత ఆధారంగా ఉపాధ్యాయుల రీఅలకేషన్ చేపట్టాలి

-జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్

గజ్వేల్ టౌన్, జనవరి 28, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గజ్వేల్ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సమస్యల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని ముట్రాజ్‌పల్లి, ఆర్‌అండ్‌ఆర్ కాలనీతోపాటు పలుగ్రామాల్లోని ప్రభుత్వపాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సుంచు నరేందర్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనకోసం ఉద్యమాలుచేసి సాధించుకున్న రాష్ట్రంలో 317జిఓ ద్వారా ఉపాధ్యాయులను స్థానికత కోల్పోయేలా ఇతరజిల్లాలకు కేటాయించడం అన్యాయమన్నారు. నూతన తెలంగాణప్రభుత్వం ఏర్పడినతర్వాత కొంతమంది ఉపాధ్యాయులను సొంతజిల్లాలకు తీసుకువచ్చినప్పటికీ, ఇంకా కొంతమంది సొంతజిల్లాలకు దూరంగా ఉన్నారన్నారు. స్థానికత ఆధారంగా వెంటనే వారిని సొంత జిల్లాలకు రీఅలకేషన్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి జల్లెల శ్రీనివాస్, జిల్లాకౌన్సిలర్ దమ్మని మల్లయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజారక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలి

-సిపి డా॥అనురాధ

వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌ను తనిఖీచేస్తున్న సిపి డాక్టర్ అనురాధ

సిద్ధిపేట, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి మన్ననలు పొందాలని సిపి డా॥అనురాధ పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆమె వన్‌టౌన్, మహిళా పోలీసుస్టేషన్, టాస్క్‌ఫోర్స్ కార్యాలయాన్ని తనిఖీచేశారు. ఈసందర్భంగా పోలీసుస్టేషన్ చుట్టూ పరిసరప్రాంతాలను, సీజ్‌చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డు, రైటర్ రూమ్‌ను పరిశీలించి మొక్కలునాటారు. అనంతరం అమె మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇసుక, జూదం, పిడిఎస్ రైస్ అక్రమరవాణాపై నిఘాపెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. పోలీసు అధికారుల, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వారి పనితీరుపట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు మధు, రవీందర్, వాసుదేవరావు, దుర్గ, రమేష్, శ్రీధర్ గౌడ్, రామకృష్ణ, నరసింహరావు, నితిన్‌రెడ్డి పాల్గొన్నారు.

రెండు గ్రామ పంచాయతీలను అమీన్‌పూర్ మున్సిపాలిటీలో చేర్చండి

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, జనవరి 28, ప్రభాతవార్త:

అమీన్‌పూర్ మండలంలో మిగిలిన జానకంపేట, వడక్‌పల్లి గ్రామాలను అమీన్‌పూర్ మున్సిపాలిటీలో చేర్చాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్‌ను పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని ఎంఎయుడి కార్యాలయంలో ఇందుకు సంబంధించిన ప్రతిపాదన అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అమీన్‌పూర్ మండలపరిధిలోని ఎనిమిది గ్రామపంచాయతీలలో ఆరు గ్రామపంచాయతీలను ఇటీవల అమీన్‌పూర్ మున్సిపాలిటీలో విలీనంచేయడం జరిగిందని తెలిపారు. రెండుగ్రామాలు విలీనం కాకపోవడంతో పరిపాలనాపరంగా అభివృద్ధికోణంలో తీవ్రనష్టం జరుగుతుందని తెలిపారు. మిగిలిన రెండు గ్రామాల అంశంలో వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేట్ల కోసమే ఈ యుపిఎస్

-యుపిఎస్ ప్రతులను దగ్ధం చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులు

గజ్వేల్, జనవరి 28, ప్రభాతవార్త:

కేంద్ర ఆర్థికశాఖ ఈనెల 24న యూనిఫైడ్ పెన్షన్ విధానంపై జారీ చేసిన నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ జిల్లావ్యాప్తంగా తెలంగాణరాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం గజ్వేల్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యుపిఎస్ ప్రతులను దగ్ధంచేసి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్, గజ్వేల్‌డివిజన్ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కంట్రిబ్యూషన్ లేకుండా పెన్షన్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని సుప్రీంకోర్టు నకారా కేసును గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, లెక్చరర్లు ప్రకాష్, రాజిరెడ్డి, అబ్దుల్, మల్లేశం, నరేష్ రెడ్డి, మాధురి, జ్యోతి, లవకుమార్, ఉపేందర్, కార్తిక్, ప్రసాద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాలపై హైడ్రా మరోసారి కన్నెర్ర

అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను తొలగిస్తున్న దృశ్యం

అమీన్‌పూర్, జనవరి 28, ప్రభాతవార్త:

భూకబ్జాలపై హైడ్రా మరోసారి కన్నెర్రచేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఓ మాజీ ఎమ్మెల్యే నిర్మించిన ప్రహరీ గోడను హైడ్రా అధికారులు నేలమట్టంచేశారు. సంగారెడ్డిజిల్లా అమీన్‌పూర్ పెద్దచెరువు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫెన్సింగ్‌ను మంగళవారం హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వేనెంబర్ 193,194,323లలోని 24 ఎకరాలస్థలంలో నిర్మించిన ప్రహారీగోడను పద్మావతీనగర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదుమేరకు హైడ్రా అధికారులు గతంలో కూల్చివేశారు. అనంతరం సదరు ఫెన్సింగ్‌ను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, శిష్ట రమేష్, రోహిత్, పుల్లారెడ్డిలు తిరిగి నిర్మించారని అసోసియేషన్‌వాసులు పేర్కొన్నారు. అసోసియేషన్‌సభ్యులు హైడ్రాకు ఫిర్యాదు ఇవ్వడంతో అధికారులు తిరిగి మళ్లీ ప్రహరీ గోడను కూల్చివేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ సభ్యులు తనుజ, వెంకటేష్‌లు మాట్లాడుతూ గతంలో అధికారులు కూల్చిన గోడను తిరిగి నిర్మించడంతో తమకు సంబంధించిన ప్లాట్లను చేరుకోవడం ఇబ్బందికరంగా ఉందని, బాధ్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

-మెదక్ ఎంపి రఘునందన్‌రావు

సంగారెడ్డి బ్యూరో, జనవరి 28, ప్రభాతవార్త:

ఉద్యోగుల అన్నిరకాల సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలని మెదక్ పార్లమెంట్‌సభ్యులు రఘునందన్ రావు పేర్కొన్నారు. మంగళవారం మెదక్‌పట్టణంలోని టిఎన్జీవో భవన్‌లో ఆసంఘం జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం, డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక ఎంతో మనోవేదనకు గురవుతున్నారని, వారిపట్ల కనికరంతో ప్రభుత్వం వ్యవహరించాలని, ఉద్యోగుల వయోపరిమితి పెంపు అని ఊహాగానాలు వస్తున్న తరుణంలో పెంపు ఆలోచన ఉన్నట్లయితే తక్షణమే విరమించుకోవాలని, పాత పెన్షన్ విధానం అమలు కోసం, ఆదాయపుపన్ను పరిమితి పెంపుకోసం కేంద్ర ప్రభుత్వ పెద్దలదృష్టికి తీసుకెళ్లి పార్లమెంటులో గళంవిప్పి నావంతు ప్రయత్నిస్తానని అన్నారు. అంతకుముందు కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగులు విధినిర్వహణలో ఉత్తమప్రతిభ కనబరుస్తున్నారని, ఉద్యోగుల చేయూతతోనే జిల్లా అన్నిరంగాలలో ముందుకు దూసుకుపోతుందని, జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఓటింగ్‌శాతం రాష్ట్రంలోనే మెదక్‌జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. ఉద్యోగులు ఎవరి ఒత్తిడికి తలొగ్గవద్దని, విధినిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలవుతున్నాయని, అందుకు కారణమైన ఉద్యోగులను అభినందించారు. మునుముందు కూడా జిల్లాయంత్రాంగానికి సహకరించుకుంటూ జిల్లా అభివృద్ధికి దోహదపడాలన్నారు. నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో టిఎన్జీవో కీలకపాత్ర పోషించిందని, గత ప్రభుత్వంలో ఉద్యోగులకు అన్నిరకాల న్యాయం జరిగిందని, సచివాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో స్వయంగా కెసిఆర్ టిఎన్జీవో సంఘాన్ని కీర్తించిన సంఘటన గుర్తు చేశారు. శాసనమండలి సభ్యులు శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ గతప్రభుత్వం ఉద్యోగులకు మెరుగైన పిఆర్సీ అందజేసి ముఖ్యమంత్రి ఉద్యోగులను కడుపులో పెట్టుకొని చూసుకున్నారని అన్నారు. అంతకుముందు టిఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవిప్రసాద్ మాట్లాడుతూ టిఎన్జీవోల సంఘం ఉద్యోగుల హక్కుల పరిరక్షణ సంక్షేమమే కాకుండా ప్రజల ఆశయాల ఆకాంక్షల మేరకు పోరాడిన ఏకైక సంఘం టిఎన్జీవో అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికే రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, పూర్వపు మెదక్‌జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నూతన మెదక్‌జిల్లా మాజీ అధ్యక్షులు శ్యామ్‌రావు, జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్‌పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫణిరాజ్, ఫజలుద్దీన్, ఎంకెటి అర్షద్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు పోతురాజు శంకర్, శివాజీ, కిరణ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి నర్సింలు, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు మరియా, సతీష్, సలావుద్దీన్, మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్, అల్లాదుర్గ్, ఏడుపాయల వన దుర్గ, చేగుంట యూనిట్‌ల అధ్యక్ష కార్యదర్శులు రామాగౌడ్, శేషాచారి, ప్రభాకర్, శంకర్‌గౌడ్, ధర్మాచందర్, సూర్యశ్రీనివాస్, రాకేష్, నిఖిల్, శ్రీనివాస్, ప్రశాంత్, విజయ్, పంచాయతీ కార్యదర్శులఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు యాదగిరిగౌడ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ కార్యదర్శి శేఖర్, వెటర్నరీ ఫోరం కార్యదర్శి లింగమూర్తి, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల, గ్రంథాలయ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు శంకర్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఫోరం జిల్లా అధ్యక్షులు సాయియాదవ్, ప్రణయ్ శివరాం, తులసిరామ్, మహేందర్, విక్రమ్‌స్వామి, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్యే సునితారెడ్డి, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి, కలెక్టర్ రాహుల్‌రాజ్

చెరువుకట్టను మినీట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దుతాం!

-అందోలు-జోగిపేట మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళికలు

-అధికారుల సమీక్షలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

జోగిపేట, జనవరి 28, ప్రభాతవార్త:

అందోలు చెరువుకట్టను మినీట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దటం తోపాటు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలంటూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. మంగళవారం అందోలు శివారులో 1142 సర్వేనెంబరులో ఎం ఫార్మసీ కళాశాలతోపాటు పలు విద్యాసంస్థల కోసం ల్యాండ్ బ్యాంక్ ఎంతమేర ఉందనే విషయమై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం అందోలు చెరువుకట్టను తిలకించి గతంలో చేపట్టిన పనులు ఏమి జరిగాయి, ఇంకా ఏమిచేస్తే పర్యాటకంగా విరాజిల్లుతుందనే విషయమై ఆరాతీశారు. అంతకుముందు మున్సిపల్, రెవెన్యూ, వైద్యశాఖ తదితర అధికారులతో ఆయన ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అందోలు చెరువుకట్టను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, ట్యాంక్‌బండ్ బ్యూటిఫికేషన్, వాకింగ్‌ట్రాక్, రెస్టారెంట్ తదితర అంశాలపై విపులంగా చర్చించారు. జోగిపేట మున్సిపాలిటీలో గాంధీపార్కు ఆధునీకరణ పనులు చేపట్టాలని, ఎన్టీఆర్ స్టేడియంలో వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ గ్రౌండ్‌లలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు మల్టీపర్పస్ స్టేజ్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో టియుఎఫ్ఐడిసి నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈకార్యక్రమంలో ఆర్డీవో పాండు, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతికుమార్, మున్సిపల్ కమిషనర్ తిరుపతిలతోపాటు పలుశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

'వార్త ప్రభావం'
సోలార్ కంపెనీలకు గ్రామ పంచాయతీ నోటీసులు

సోలార్ కంపెనీలకు గ్రామ పంచాయతీల నోటీసులు అందజేస్తున్న దృశ్యం

టేక్మాల్, జనవరి 28, ప్రభాతవార్త:

ఈనెల 19వ తేదిన వార్త దినపత్రికలో పంచాయతీలకు ఎనిమిదేళ్లుగా సోలార్‌ప్లాంట్ పన్ను ఎగవేత..! రికార్డుల్లో సోలార్‌నఎందుకులేదు? 20వ తేదీన సోలార్‌లో మంజూర్‌లో అంతులేని అవినీతి, రెవెన్యూ రికార్డుల్లోనగందరగోళం అనే శీర్షికలతో వెలువడిన కథనాలకు అధికారులు స్పందించారు. జిల్లా అధికారుల ఆదేశాలమేరకు టేక్మాల్ మండల పరిధిలోని టేక్మాల్, హసన్‌మహ్మద్‌పల్లి, ఎల్లంపల్లి, అచ్చన్నపల్లి, మాల్కాపూర్, పల్వంచ, కోరంపల్లి, ఎలకుర్తి, సాలొజిపల్లి, గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు సోలార్ ప్లాంట్లను సందర్శించి వారికి నోటీసులు అందజేశారు. సోలార్‌లోని అనుమతులు, కంపెనీకి సంబంధించిన పత్రాలను అందజేయాలని నోటీస్‌లో పేర్కొన్నారు. తాము పన్ను కట్టేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామకార్యదర్శులకు సోలార్ లేఖలు పంపింది. సోలార్ పత్రాలు అందజేసిన అనంతరం పన్ను వసూలు చేస్తామని కార్యదర్శులంటున్నారు. సోలార్‌లో భవనాలను, వాటి లెక్కలను తేల్చే పనిలో నిమగ్నం ఆయ్యారు. అసలు సోలార్ కొన్నది ఎంత? ఉన్నది ఎంత? అనే విషయాలపై తహసీల్దార్ తులసిరాం కూడా నోటీసులు అందజేసిన విషయం తెల్సిందే. కరెంట్ ఉత్పత్తి కేంద్రాలు టేక్మాల్ మండల గ్రామ పంచాయతీలకు పన్ను కట్టకపోయినా ఫర్వాలేదు అనుకున్నరేమో సోలార్ విద్యుత్ నిర్వాహకులు, కరెంట్‌ళ్లం మాకు పంచాయతీ పన్ను ఉండదని దర్జాగా గ్రామ పంచాయతీలకు సుమారుగా ఎనిమిదేళ్లుగా పన్నుకట్టకుండా ఎగవేస్తున్న సోలార్ ప్లాంట్లకు నోటీసులు అందజేశారు. ఇందులో గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాకేష్, నాగరాజు, నాగరత్నం, ప్రవీన్, మనోచారి, సత్యనారాయణలున్నారు.

గ్రామాల మధ్య ఉన్న దారులను సోలార్ మూసేసింది..!

-అడిగేవారు లేక ఇష్టారాజ్యంగా వ్యవహరించిన సోలార్ నిర్వాహకులు

-పానాది బాటలను పునరుద్ధరించాలని గ్రామస్థుల డిమాండ్

సోలార్ కంపెనీ గోడలతో దారులను మూసేసిన దృశ్యం

సంగారెడ్డి బ్యూరో/టేక్మాల్, జనవరి 28, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో ప్రవేశపెట్టిన సోలార్ విద్యుత్ ప్రాజెక్టులో చేపట్టిన సోలార్ నిర్మాణం అధికారుల ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తోంది. సహజ విద్యుత్తును అందించాలని లక్ష్యంతో అప్పట్లో రెవెన్యూ శాఖ సంపూర్ణ సహకారాలు అందిస్తూ మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండలంలో పలు సోలార్ కంపెనీలు ఉత్తమ ప్రాజెక్టు పనులను కొనసాగించి సోలార్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఆయా కుంటలను వచ్చే కాల్వలను పూర్తిగా మూసేసి చుట్టు ముట్టు కంచె, ప్రహారి నిర్మాణంతో మూసేశారు. టేక్మాల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోనసోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణంలో భారీ ఎత్తున అవినీతితో పాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసే సంఘటనలు చాలా ఉన్నాయని చెప్పాలి. హసన్‌మహ్మద్‌పల్లి తండ నుండి వెంకటాపూర్ గేటు వరకు వెళ్లే దారి, సీతానగర్‌కు వెళ్లేదారి, బాచారం వెళ్లే దారులను మూసేశారన్నారు. కొరంపల్లి నుండి టేక్మాల్,పల్వంచ నుండి తండకు, మల్కాపూర్ నుండి పల్వంచ నుండి ధనురా, దాదాయిపల్లి గ్రామాలకు మధ్యన పానాది బాటను వ్యవసాయ అవసరాలతో పాటు దుబ్బగట్టులో శ్రీవెంకటేశ్వరుని దేవాలయం ఉంది. ప్రతి ఏడాది ఉగాదిరోజు వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. జాతర మహోత్సవాలకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఈపానాది బాటను ఉపయోగించుకుంటారు. జాతరకు నుండి పెద్ద ఎత్తున్న జనం వస్తుంటారు. సోలార్ కంపెనీ గ్రామ గ్రామానికి మధ్యగా ఉండే సరిహద్దు ప్రాంతాలను (పానాది)నక్ష బాటలుగా రెవెన్యూ రికార్డులో ఉన్నప్పటికీ తామనుకున్నదే వేదం అనుకుంటూ మధ్యవర్తుల సహాయంతో బెదిరింపులతో ఆ దారులను మూసివేసి ఆయా గ్రామాలకు సంబంధాలను తెంచి దూరాన్ని పెంచారని ఆయా గ్రామాల ప్రజలంటున్నారు. దీంతో ఆయా గ్రామాలకు అవసర నిమిత్తం వెళ్లాలంటే 2 నుంచి మూడు కిలోమీటర్ల దూరం పెరగడంతో పాటు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వారి అవేదనను వ్యక్తం చేస్తున్నారు.

ఏది ఏమైనా గ్రామాల మధ్య ఉన్న (పానాదిబాట) నక్షబాటను, కుంటలను నింపే కాల్వలను తొలగించడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి ఆయా గ్రామాలకు వెళ్లేదారులను పానాది (నక్షబాటలను) కుంటలను నింపే కాల్వలను పునరుద్ధరించాలని టేక్మాల్ మండల పరిధిలోని కోరంపల్లి, పల్వంచ, సాలోజిపల్లి, కాద్లూర్,ఎల్లంపలి, హసన్‌మహ్మద్‌పల్లి, టేక్మాల్ గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థుల కళానైపుణ్యం ఎంతో గొప్పది

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల నమూనాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

చిన్నశంకరంపేట, జనవరి 28, ప్రభాతవార్త:

విద్యార్థులలో ఉన్న కళానైపుణ్యం ఎంతో గొప్పదని మెదక్ జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేటపట్టణంలోని ఆదర్శపాఠశాలలో ఈడియు-ఎఫ్ఐఈఎస్‌టిఎ విద్యా ఉత్సవాన్ని కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థుల్లో ఉన్న కళానైపుణ్యాలను వెలికితీసే ప్రక్రియలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన వివిధప్రాజెక్టులు, నమూనాలను పాఠశాలప్రాంగణంలో ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సుమారు 250నమూనాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. నమూనాలను పరిశీలిస్తూ విద్యార్థులను ప్రశ్నించారు. కలెక్టర్ అడిగినప్రశ్నలకు విద్యార్థుల సమాధానాలను విని వారిని అభినందించారు. విద్యార్థులు కొత్త ఆలోచనలను ప్రదర్శించేందుకు ఒకరికొకరు నేర్చుకునేందుకు ఈప్రాజెక్టు వేదిక అవుతుందని అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు, ఇంటర్మీడియేట్ విద్యార్థులకు పలుసూచనలు చేశారు. 100శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్ వాణి, మాజీసర్పంచి రాజిరెడ్డి, శ్రీమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలు విద్యార్థి జీవితంలో ఎంతో కీలకం

-జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్ధిపేట, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో పదోతరగతిలో పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లాకలెక్టర్ మిక్కిలి నేని మను చౌదరి ఆదేశించారు. జిల్లాకలెక్టరేట్‌లో మంగళవారం మార్చి 21నుంచి నిర్వహించే పదోతరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడానికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, కెజిబివిల ప్రత్యేక అధికారులతో జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయనపాల్గొని మాట్లాడారు. గత రెండేళ్ల మాదిరిగానే టెన్త్ ఫలితాలో ఈయేడుసైతం పైభాగంలో నిలిచేలా విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా చదివించాలన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తతకు తీసుకొని చదివించాలన్నారు. విద్యార్థుల స్నాక్స్ అందించడానికి రూ.25లక్షలు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థి జీవితంలో కీలకమైన ఈపరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే భవిష్యత్‌లో ఎప్పటికి విద్యార్థులు గుర్తుంచుకుంటారని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. సమావేశంలో విద్యాశాఖ అధికారులు షాకత్ అలీ, లక్ష్మయ్య, రామస్వామి, ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

చిన్నశంకరంపేట, జనవరి 28, ప్రభాతవార్త:

ప్రభుత్వభూములు ఆక్రమంగా ఆక్రమిస్తే చర్యలు తప్పవని మండల తహసీల్దార్ మన్నన్ అన్నారు. చిన్నశంకరంపేటపట్టణ శివారులోని కొత్తకుంట సర్వేనంబర్ 363లో 13ఎకరాల భూమిని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. సబ్ కలెక్టర్, ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలమేరకు సరిహద్దును ఏర్పాటుచేసి హెచ్చరిక బోర్డును ఏర్పాటుచేశారు. ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ ప్రదీప్, రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి పోచమ్మ దేవాలయం సిద్ధం

ప్రారంభోత్సవానికి సిద్ధమైన పోచమ్మ దేవాలయం

పెద్దశంకరంపేట, జనవరి 28, ప్రభాతవార్త:
పెద్దశంకరంపేటలోని ప్రియాంకకాలనీలో ఈనెల 31న జరుగనున్న పోచమ్మ దేవాలయం ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి విద్యుద్దీపకాంతులతో నూతన ఆలయాన్ని సర్వాంగ సుందరంగా సిద్ధంచేశారు. గత కొన్ని నెలలుగా ప్రియాంకకాలనీ కమిటీ ఆధ్వర్యంలో దాతలద్వారా విరాళాలను సేకరించి వేగవంతంగా ఆలయనిర్మాణానికి పూనుకున్నారు. నిర్మాణం పూర్తవడంతో ఈనెల 30నుండి వేదపండితుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈనెల 30న గణపతిపూజ, పుణ్యహ వచనము, వరుణపూజ, అఖండ దీపారాధన, నవగ్రహపూజ, చతుషష్టి వాస్తు, క్షేత్రపాలక సర్వశోభద్ర మండల దేవతాపూజలు, అగ్ని ప్రతిష్ఠాపన లాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారని, 31వతేదీ శుక్రవారం యంత్ర ప్రతిష్ఠాపన, అమ్మవారివిగ్రహ ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఉంటాయని ఆలయకమిటీ తెలిపింది. ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు ఆలయకమిటీ తెలిపింది. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికృపకు పాత్రులు కావాలని ఆలయకమిటీ కోరింది.

గ్రామస్థులకు సేవ చేయడానికి అందుబాటులో ఉంటా

-పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్‌రావు

కొండపాక, జనవరి 28, ప్రభాతవార్త:
వెలికట్టగ్రామంలో కాగ్రెస్‌నాయకుడు పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్‌రావు అధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో కంటిచూపుతో ఎవరు బాధపడవద్దనే ఉద్దేశంతో కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేయించినట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో సిద్ధిపేట ఆద్య కంటి ఆసుపత్రివైద్యులు, ప్రజ్ఞాపూర్ ఆదిత్య అసుపత్రిలు సంయుక్త ఆధ్వర్యంలో కంటిపరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ప్రజలకు సేవచేయడంలో అయనతండ్రి బూర్గుల యాదంరావు సర్పంచ్‌గా, ఎంపిటిసీగా, తనతల్లి ఎంపిటిసీగా, తాను పిఎసిఎస్ డైరెక్టర్‌గా గ్రామప్రజలకు సేవలందిస్తున్నామని వివరించారు. ప్రజలకు సేవ చేసే అదృష్టం కలిగించిన గ్రామస్తులకు అయన కృతజ్ఞతలు తెలిపారు. అయన తల్లిదండ్రులు చూపిన సేవామార్గంలోనే తాను నడుసున్నానని తెలిపారు. ఎల్లవేళలా గ్రామప్రజలకు సేవచేయడానికి ముందుంటానని హామీ ఇచ్చారు. కంటిపరీక్షలు నిర్వహించి మందులను, అవసరమైన వారికి అద్దాలను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ మాధవి, డాక్టర్ నరేష్ గౌడ్, సిబ్బంది కళ్యాణ్, సాయితేజ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైద్య బృందానికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ప్రోటోకాల్ ఉల్లంఘించిన ఘనత బిఆర్ఎస్‌దే

-టిపిసిసి కార్యదర్శి యాదగిరి

విలేకరులతో టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతున్న దృశ్యం

నంగునూర్, జనవరి 28, ప్రభాతవార్త:
నియోజకవర్గంలో 20యేండ్లుగా ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని గ్రామ ప్రజల కోరికమేరకు మంజూరుపత్రాలను అందజేయడం జరిగిందని ప్రోటోకాల్ ఉల్లంఘనపై మాట్లాడే కనీస నైతికహక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదని టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొంత మంది బిఆర్ఎస్ నాయకులు ప్రోటోకాల్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదుచేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. బిఆర్ఎస్‌పాలనలో నాయకులు ప్రోటోకాల్ ఉల్లంఘించినఘనత వారికే దక్కుతుందన్నారు. పేదల, రైతులసంక్షేమానికి ఒకే సారి నాలుగుపథకాలను అమలుచేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పేదలసంక్షేమానికి కృషిచేస్తున్న సర్కారుపై ఆరోపణలు, విమర్శలుచేస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు శంకర్, సత్తయ్య, నాగరాజు, యాదగిరి, శ్రీనివాస్, సంపత్‌కుమార్, సాయిశ్యామ్, కిషన్, వెంకటరెడ్డి, శ్రీనివాస్, ఇస్తారి, మల్లయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా సాగుతున్న సిఎం కప్ క్రికెట్

విజేతలకు మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అందిస్తున్న దృశ్యం

సిద్ధిపేట అర్బన్, జనవరి 28, ప్రభాతవార్త:
సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని స్వర్గీయ ప్రొ॥ జయశంకర్ మినీ స్టేడియంలో గడ్డం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్ సీజన్-2 విజయవంతంగా కొనసాగుతుంది. టోర్నీలో పాల్గొంటున్న జట్లు పోటాపోటీగా తలపడుతున్నాయి. మంగళవారం నిర్వహించిన పోటీలలో గెలుపొందినజట్లకు మ్యాన్‌ఆఫ్‌దిమ్యాచ్‌లు అందించారు. కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెందిరెడ్డి నరేందర్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణకు ఎలక్షిసిటీ ఉద్యోగులు

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎలక్ట్రిసిటీ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు

గజ్వేల్, జనవరి 28, ప్రభాతవార్త:
తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల 2025 డైరీ ఆవిష్కరణ కొరకు గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు తాడెం యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం ప్రజ్ఞాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి హైద్రాబాద్‌కు తరలివెళ్ళారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నూతనసంవత్సర డైరీ ఆవిష్కరణకు బయల్దేరుతున్నట్లు తెలిపారు. హైద్రాబాద్‌కు తరలివెళ్ళిన వారిలో గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహేందర్, ఉపాధ్యక్షుడు మరాటి కృష్ణమూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షుడు యాదగిరి, నాయకులు నాగరాజు, భాస్కర్, ప్రసాద్, యాదగిరి, బిక్షపతి,శ్రీకాంత్, విద్యుత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కంటెంట్ రైటింగ్ వర్క్ షాప్ ప్రారంభం

పటాన్‌చెరు, జనవరి 28, ప్రభాతవార్త:
నైపుణ్యాలను పెంపొందించనున్న పరిశ్రమ నిపుణులుకంటెంట్ సృష్టి, కమ్యూనికేషన్ యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న వాతావరణానికి వసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా నాలుగురోజుల కంటెంట్ రైటింగ్ వర్క్‌షాప్‌ను గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) మంగళవారం ప్రారంభించారు. మీడియా స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈకార్యక్రమం, విద్యార్థుల వ్యక్తిగత, వృత్తిపరమైన అభివృద్ధిలో జీవితకాల పెట్టుబడిగా రూపొందించారు. ఈ వర్క్ షాప్‌ను జీఎస్ హాచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్‌జోస్ లాంఛనంగా ప్రారంభించి, సాంకేతికత పరిజ్ఞానంలో మార్పుకు అనుగుణంగా, ముఖ్యంగా కంటెంట్ రైటింగ్ వృత్తిపై కృత్రిమ మేధస్సు ప్రభావాన్ని స్వీకరించడం ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈకార్యశాల ప్రాంగణ నియామకాలకు సిద్ధంకావడం గురించి మాత్రమే కాదని, కాలానుగుణంగా అభివృద్ధి చెందడం గురించన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కెరీర్ గైడెన్స్ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ మమతారెడ్డి మాట్లాడుతూ, కొత్త సాంకేతికతలను

నాలుగు రోజుల పాటు కొనసాగనున్న కార్యశాల

స్వీకరించడం ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించారు. మొదటి సెషన్ రిసోర్స్ పర్సన్‌గా జియో మారియా పాల్గొని, కంటెంట్ రైటింగ్ ప్రాథమిక అంశాలు, కంటెంట్ రకాల, ఎస్ఈవో టెక్నిక్‌వంటి కీలక అంశాలను విద్యార్థులకు పరిచయం చేశారు. తరువాతి రెండు సెషన్లలో కంటెంట్ కమ్యూనికేషన్, వ్యక్తిగత బ్రాండింగ్ వంటి వాటిని వివరించారు. మరో మూడు రోజులు కొనసాగే ఈకార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు పాల్గొని ఆయా అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, మీడియా స్టడీస్ విభాగాధిపతి ఎస్ఆర్ సంజీవ్ కుమార్ తదితరులు ఈప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కంటెంట్ రైటింగ్ పరిశ్రమ సవాళ్లు, అవకాశాలకు సిద్ధం చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో దాదాపు 40 మంది యూజీ, పీజీ విద్యార్థులు తదితరులు పాల్గొంటున్నారు.

గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్‌గా జి.రఘు

గుమ్మడిదల, జనవరి 28, ప్రభాతవార్త:
గుమ్మడిదల మున్సిపాలిటీగా ఏర్పాటుకావడంతో రాష్ట్రప్రభుత్వం జనవరి 26న మున్సిపల్‌చైర్మన్ పాలన ముగిచడంతో, మున్సిపాలిటీలతోపాటు కొత్తగా ఏర్పాటుచేసుకున్న మున్సిపాలిటీలను రాష్ట్రప్రభుత్వం కొత్తగా మున్సిపల్ కమిషనర్‌కు బాధ్యతలు అప్పగించింది. బడంపేట మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న కమీషనర్ జి.రఘు గుమ్మడిదల మున్సిపల్ కమీషనర్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వీరితోపాటు అకౌంటెంట్ ప్రణతి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కరుణాకర్, ఏఈ రఘులు బాధ్యతలు స్వీకరించారు. వీరిని అన్నారం, దోమడుగు, బొంతపల్లి, వీరన్న గూడెం, గుమ్మడిదల గ్రామాల కార్యదర్శులు ప్రభాకర్, నారాయణ, రాములు, ప్రత్యూషా, సంగీతలు శాలువాతో సన్మానించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసి మున్సిపల్ పరిధిలోని గ్రామాలపై అరా తీశారు. అ గ్రామాల్లోని రికార్డులను, కంప్యూటర్‌లను మున్సిపల్ కమీషనర్ స్వాధీనం చేసుకున్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

వాహనదారులకు రోడ్డు నిబంధనల గురించి వివరిస్తున్న ఎఎస్ఐ

కొండపాక, జనవరి 28, ప్రభాతవార్త:
జాతీయరోడ్డు భద్రత మాసోత్సవాల్లో సందర్భంగా మంగళవారం కుకునూరుపల్లి ఎఎస్ఐ మధుసూదన్ పోలీస్‌సిబ్బందితో కలిసి కుకునూరుపల్లి బస్టాండ్‌వద్ద వాహనదారులకు, యువకులకు, గ్రామస్తులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి వివరించారు. మద్యంసేవించి వాహనాలు నడపరాదని, కారునడిపే సమయంలో డ్రైవర్ సీటుబెల్టు పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని, రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని వివరించారు. వాహనాలు నడిపేటప్పుడు వాహనంకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్, ఆర్‌సి తదితర కాగితాలను దగ్గర ఉంచుకోవాలని ఆయన సూచించారు.

మున్సిపల్ మాజీ చైర్మన్‌కు ఘనసన్మానం

ఎన్‌సి.రాజమౌళిని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గజ్వేల్, జనవరి 28, ప్రభాతవార్త:
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీచైర్మన్ ఎన్‌సి.రాజమౌళిని మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగాసన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం లయన్స్‌క్లబ్ సభ్యులకు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ప్రగతి నివేదిక పుస్తకాన్ని ఎన్‌సి.రాజమౌళి అందజేశారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్‌గా ఐదు సంవత్సరాలు విజయవంతంగా పనిచేసి తనపదవీకాలం పూర్తయిన సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సన్మానంచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీకౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, లయన్స్‌క్లబ్‌ఆఫ్‌స్నేహ అధ్యక్షుడు మల్లేషంగౌడ్, లయన్స్‌క్లబ్ సభ్యులు పరమేశ్వర్‌చారి, నాగేందర్, రాంఫణీందర్‌రావు, ఎల్లంరాజు, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా క్షయ వ్యాధిని తరిమేయాలి

ఎక్సరే పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గుమ్మడిదల, జనవరి 28, ప్రభాతవార్త:
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో క్షయవ్యాధి రహిత గ్రామం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో ఇటుక బట్టిలలో ఎక్సరే క్యాంపు నిర్వహించడం జరిగిందని మండల వైద్యాధికారి మధుకర్ తెలిపారు. ఇందులో 105మందికి ఎక్సరేపరీక్షలు నిర్వహించడం జరిగిందని, వీరిలో 16మందికి క్షయవ్యాధి లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. అట్టివారికి తెమడ పరీక్షచేసి చికిత్స ప్రారంభించడం జరుగుతోందన్నారు. ఈకార్యక్రమంలో మాజీఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, మాజీసర్పంచ్ మురళీ, కార్యదర్శి సంగీత, ఎంపీఈహెచ్‌ఈ శ్రీనివాస్, రాజు, టిబి నియంత్రణశాఖ అధికారి దేవేందర్, నర్సిరెడ్డి, కృష్ణ, టీబీ డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ చందు, ఫీల్డ్ ఆఫీసర్, డాక్టర్ శోభ, ఎంఎల్‌పీహెచ్ ఆఫ్రిన్, ఏఎన్ఎం వసంత, ఎన్ఎం నస్రిన్, ఇఫ్రానా, సరిత, ఆశావర్కర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీధికుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కుక్కలను పట్టుకెత్తున్న మున్సిపల్ సిబ్బంది

గజ్వేల్, జనవరి 28, ప్రభాతవార్త:
వీధికుక్కల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వవార్డులో వీధికుక్కలను మున్సిపల్ సిబ్బంది పట్టుకున్నారు. ఈసందర్భంగా 15వవార్డు కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు జంగం రమేష్‌గౌడ్ మాట్లాడుతూ పెంపుడుకుక్కల పట్ల ఇంటి యజమానులు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే వీధికుక్కల సమూహంవద్ద చిన్నపిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్నివార్డులలో కుక్కల నియంత్రణ కోసం మున్సిపల్‌శాఖ ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వార్డులలో కుక్కలు అధికంగా ఉన్నట్లయితే మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంగం బలరాంగౌడ్, నరేష్, యాదగిరి, మల్లారెడ్డి, బండ్ల స్వామి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు ఉచిత యోగ శిక్షణ

సిద్ధిపేట అర్బన్, జనవరి 28, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వెల్కటూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వ్యాస మహర్షి యోగసొసైటీ ఆధ్వర్యంలో యోగ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. శిక్షకులు తోట సంధ్య విద్యార్థులకు యోగ చేయించారు. యోగతో సంపూర్ణ మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. విద్యార్థులకు మూడురోజుల పాటు యోగశిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజయ్య, ఉపాధ్యాయులు సాయికృష్ణ, సరిత, ఉమామహేశ్వరీ, నాగేందర్, లలిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గజ్వేల్, జనవరి 28, ప్రభాతవార్త:
మత్తుపదార్థాల దుర్వినియోగంపై, వాటి వ్యసన నియంత్రణపై మంగళవారం గజ్వేల్ ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో సిద్ధిపేట మైభారత్-నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో సిద్ధిపేట జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్‌రెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన సిద్ధిపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, సైకాలజిస్ట్ డాక్టర్ శాంతి మాట్లాడుతూ భారతదేశంలో మత్తుపదార్థాల దుర్వినియోగం రోజురోజుకు పెరుగుతుందని, యువత, విద్యార్థులు, గ్రామీణప్రాంత ప్రజలు మరింత ప్రమాదంలో ఉన్నారని, మత్తుపదార్థాల దుర్వినియోగ నివారణ, ప్రవర్తన మార్పు, పద్ధతులపై వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ మాట్లాడుతూ మత్తుపదార్థాల నివారణ కేంద్రాలు అందించే వైద్య సహాయంతో మత్తుపదార్థాల బానిసత్వం నుండి విముక్తి పొందడానికి కౌన్సిలింగ్ ద్వారా సహాయం చేయవచ్చు అన్నారు. యోగా, ధ్యానంతో మానసిక ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేలా చేస్తుందని తెలిపారు. నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మురళి మాట్లాడుతూ మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన సమగ్ర చర్యల ప్రణాళిక, అవగాహన కార్యక్రమాలు, చట్టాల అమలు, పునరావాసం వంటి అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. ఎన్‌వైకె జిల్లా ప్రోగ్రాం అధికారి జి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సమస్య పరిష్కారం, నిర్ణయం తీసుకోవడం, ఒత్తిడి నిర్వహణ వంటి జీవన నైపుణ్యాలను నేర్పించడం ద్వారా మత్తు పదార్థాలకు దూరంగా ఉండడానికి సహాయం చేయడం, మత్తు పదార్థాల దుర్వినియోగ నివారణకు సంబంధించిన చట్టపరమైన అంశాలపై యువత అవగాహన కలిగి ఉండాలన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మత్తుపదార్థాల ఉత్పత్తి, విక్రయం, వినియోగంపై నియంత్రణలు విధించే చట్టాలు, మత్తుపదార్థాల దుర్వినియోగానికి పాల్పడినవారు శిక్షించబడతారని తెలిపారు. హెల్మెట్‌లేని ప్రయాణాలు చేయడం, త్రిబుల్ రైడింగ్ వంటి వాటివల్ల ఎలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు, గజ్వేల్ రోటరీ క్లబ్ సభ్యుడు చంటి, సిడబ్ల్యూసి సభ్యులు దేశబోయిని నర్సింలు, యువజనసంఘాల ప్రతినిధి రాజు, నాగరాజు, పవన్ పాల్గొన్నారు.

వరిపైరును పరిశీలించిన వ్యవసాయ అధికారి



వరి పైరును పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్

సిద్ధిపేట అర్బన్, జనవరి 28, ప్రభాతవార్త:
మండల పరిధిలోని బక్రిచెప్యాల గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ వరిపైరులను పరిశీలించారు. రాత్రిళ్లు తీవ్ర చలిప్రభావంతో వరిలో సరైన ఎదుగుదల లేకపోవడం పైరు పోషకాలను తీసుకోకపోవడంతో సమస్యలు తలెత్తుతాయన్నారు. దీంతో పైరు ఎదుగకపోవడంతోపాటు ఎరుపురంగులోకి మారుతుందన్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలను వివరించారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి

శానిటరీ కప్‌లను మహిళలకు అందిస్తున్న డిపివో

హుస్నాబాద్ రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:
ప్రతీ ఇంట్లో మహిళలు ప్లాస్టిక్‌వాడకాన్ని నిర్మూలించాలని జిల్లాపంచాయతీ అధికారి దేవకీదేవి అన్నారు.మంగళవారం రోజున మండలంలోని తోటపల్లిగ్రామంలో మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ప్లాస్టిక్ వాడకంవల్ల కలిగే అనర్థాలను గురించి వివరించారు. ప్లాస్టిక్ కెమికల్స్ వాడడంవల్ల ఆనారోగ్య సమస్యలు రావడంతోపాటు పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ప్రతీ ఇంట్లో మహిళలు స్టీల్‌ప్లేట్లు, గ్లాసులు మాత్రమే ఉపయోగించాలని, ఇంట్లోనే తడి,పొడి చెత్తలను వేరుచేసి పంచాయతీ కార్మికులకు అందించాలని వివరించారు. అనంతరం సిలికాన్‌తో తయారు చేసిన శానిటరీ కప్‌లను మహిలలందరికీ అందజేశారు. ఈకార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ బంక చందు, డిఎల్‌పివో వెంకటేశ్వర్లు, మండల ప్రజాపరిషత్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ అధికారి రమేష్, ఎంపివో సత్యనారాయణతోపాటు తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కొల్చారం, జనవరి 28, ప్రభాతవార్త:
కొల్చారం మండలవ్యాప్తంగా అన్నిగ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీచేశారు. మండలకేంద్రమైన కొల్చారం గ్రామంలోని బాబాఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో నర్సాపూర్ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవచేయడంలో ఎల్లప్పుడూ ముందుంటానని, పేదలపాలిట సీఎం సహాయనిధి ఒకవరం లాంటిదని అన్నారు. అంతకుముందు మండల అధ్యక్షుడు మల్లేశంగౌడ్ మాట్లాడుతూ మండలవ్యాప్తంగా లబ్ధిదారులకు 11లక్షలరూపాయల విలువచేసే చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన నర్సాపూర్ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గజినీ వెంకట్‌గౌడ్, మహేశ్వర్ రెడ్డి, దేవన్నగారి శేఖర్, ఆంజాగౌడ్, గోండ కృష్ణ, మందపూర్ జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, విజయ్, మధుసూదన్ రెడ్డి, లక్ష్మయ్య, నర్సింలు, మాజీ వైస్ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, నవాజ్‌రెడ్డి, ఆగంగౌడ్, వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే సహించేది లేదు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులుగౌడ్, ఆవుల రాజిరెడ్డి, సుహాసినిరెడ్డి

నర్సాపూర్, జనవరి 28, ప్రభాతవార్త:
నర్సాపూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలు విమర్శిస్తే సహించేది లేదని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్పర్సన్ సుహాసినిరెడ్డిలు విమర్శించారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ క్యాంప్‌కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డిలు మాట్లాడుతూ జనవరి 26న ప్రజా పాలన కార్యక్రమంలో సాటిమహిళసుకూడా గౌరవించకుండా ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రవర్తించారని అన్నారు. కుర్చీల కోసమే కొట్లాడుతున్నారని ఆమె అనడం సరైనపద్ధతి కాదన్నారు. పదవీవ్యామోహంలో విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నందున కాంగ్రెస్ కార్యకర్తలను విమర్శిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ప్రోటోకాల్ వివాదంలో జిల్లా గ్రంథాలయ ఛైర్పర్సన్ సుహాసినిరెడ్డి పట్ల ఎమ్మెల్యే ప్రవర్తనపై మండిపడ్డారు. గతంలో ప్రోటో కాల్ పాటించకుండా ఎంతోమంది కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బంది పెట్టారని మళ్లీ ఎమ్మెల్యే ఇష్టంవచ్చినట్టుగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రవర్తన, వ్యక్తిత్వం ప్రజలు చుస్తునారని, కాంగ్రెస్‌పార్టీకి ద్రోహంచేసిన ఘనత సునీతారెడ్డిదేనని విమ

ఎన్‌కె31 వరకు ధరఖాస్తు చేసుకోండి

మండల రైతులకు ఏఓ శ్రీనివాస్‌రెడ్డి

కంది, జనవరి 28, ప్రభాతవార్త: రైతు బంధు సహాయం అందుకోని రైతులు ఈనెల 31వ తేదీ వరకు ఏఈఓలకు ధరఖాస్తులు చేసుకోవాలని మండల రైతులకు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. రైతులు తమ ధరఖాస్తులతో పాటు భూభారతి పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం చేసిన డాక్యుమెంట్ జిరాక్స్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లు జత చేసి సబంధిత ఏఈఓలకు అందచేయాలని సూచించారు. 31వ తారీఖు లోపు ఏఈఓలకు ధరఖాస్తులు అందచేసి రైతు బంధు సహాయాన్ని అందుకునేందుకు అర్హత సాధించాలని మండల రైతులకు సూచించారు.

సొంత నిధులతో కల్వర్టును నిర్మించిన మాజీ చైర్మన్

కల్వర్టును పరిశీలించిన ఆనంద్ స్వరూప్ శెట్కార్

కల్లర్టును పరిశీలిస్తున్న మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్

నారాయణఖేడ్ టౌన్, జనవరి 28, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ఏర్పడిని గుంతలతో ప్రజలు పడుతున్న పాట్లను గుర్తించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కాలనీ వాసులు కోరిక మరకు తన సొంత నిధులతో కల్వర్టును నిర్మింప చేశారు. కాలనీలో కాల్వర్టు నిర్మాణంతో ఇంత కాలం పడ్డ కష్టాలు పరిష్కారం అయ్యాయని కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తెస్తే ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిల సహకారంతో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, మున్సిపల్ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ పేర్కొన్నారు.

పార్క్‌లో సుందరీకరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

పార్క్‌లో సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, జనవరి 28, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న బాల విహార్ పార్క్‌లో చివిరి దశలో కొనసాగుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనులను మంగళవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఆయా విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. పార్క్ అభివృద్ధిలో మిగిలి ఉన్న ప్రహారిగోడ, ఓపెన్ జిమ్, లైటింగ్ కొరకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయిస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని కాలనీ వాసులు కార్పోరేటర్, అధికారుల దృష్టికి తేగా స్పందించిన డిప్యూటీ కమీషనర్ జోనల్ కమీషనర్‌తో చర్చించి నిధులు మంజూరు చేయించి అహ్లాదకరమైన ప్రదేశంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమీషనర్ సురేష్ కాలనీ వాసులకు హామి చేశారు.

నేడు మంజీర నదిలో మాఘ స్నానాలు

మనూర్, జనవరి 28, ప్రభాతవార్త: ఈ నెల 29న అమావాస్య పర్వదినాన్ని పురష్కరించుకుని మండల పరిధిలోని బోరంచ గ్రామ శివారులోని శ్రీసంగమేశ్వర దేవస్థానం మంజీర నదిలో మాఘస్నానాల ఏర్పాటుకుతగుఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. ఉదయం 5 గంటల నుంచి స్నాన సంకల్పం పార్వతీ పరమేశ్వర ఉత్సవ మూర్తులకు మంగళ స్నాన కార్యక్రమం, భక్తులు పుణ్యస్నానాలు చేసుకునేందుకు నది తీరంలో మాఘ స్నాన సంకల్పం, రుద్రహోమం,హారతిమంత్రపుష్పంపూజాకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఉదయం10 గంటల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని అర్చకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి, వైదిక నిర్వాహణ పురోహితులు, వైదిక వేద స్మార్త జ్యోతిష్య చండి ఉపాసకులు సార్వభౌమ మలమంచి గురురాజ శర్మలు హాజరవుతున్నారన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

రాజీవ్ గాంధీ సర్కిల్ వరకు బస్సులు నడపండి

ఆర్టీసి డిఎంకు మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్

నారాయణఖేడ్ టౌన్, జనవరి 28, ప్రభాతవార్త: నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ వరకు ఆర్టీసి బస్సులను నడపాలని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీడి డిపోలు డిపో మేనేజర్‌కు మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ మాట్లాడుతూ గతంలో నారాయణఖేడ్ డిపో బస్సులు రాజీవ్ గాంధీ సర్కిల్ వరకు నడిచేవని, పలు కారణాలతో బస్సులను మంగళపేట్ బస్టాండ్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సులు నడుస్తున్నాయని, దీంతో ప్రయాణీకులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రజలు పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌక్ వద్ద ఆర్టీసి బస్సులు ఆగేలా చేయాలని, బస్టాండ్ వరకు ప్రయాణీకులు వెళ్లి బస్సులు ఎక్కడ ఇబ్బందిగా ఉంటుందని, అందుకు రాజీవ్ గాంధీ చౌక్ వద్ద బస్సులు ఆగేలా చూడాలని డిపో మేనేజర్‌కు సూచించినట్లు మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ వివరించారు.

రైతు భరోసాకు ధరఖాస్తులు ఆహ్వానం

రైతు భరోసా ధరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఈఓ హరి క్రిష్ణ

సిర్గాపూర్,జనవరి28, ప్రభాతవార్త: గతంలో రైతు భరోసా అందుకోని రైతులు ఈ నెల 31వ తారీఖు వరకు రైతు భరోసా కోసం ధరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ విస్తీరణ అధికారి హరిక్రిష్ణ సూచించారు. మంగళవారం పలువురు రైతులు అందచేసిన ధరఖాస్తులను హరిక్రిష్ణ స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈఓ హరిక్రిష్ణ మాట్లాడుతూ జనవరి 1 వరకు కొత్తగా పట్టా పాసుపుస్తకాలు అందుకుంటే రైతు భీమా కొరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతులు తమ ధరఖాస్తులతో పాటు భూ భారతి పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం చేసిన డాక్యుమెంట్ జిరాక్స్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లు జత చేసి సంబంధిత ఏఈఓలకు అందచేయాలన్నారు.

ట్రాఫిక్ నింధనలు పాటిద్దాం-ప్రమాదాలను నివారిద్దాం

-రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఎస్‌పి రూపేష్ చెన్నూరి

జహీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: రోడ్డు నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి సూచించారు. మంగళవారం జహీరాబాద్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వాహన చోధకులు ట్రాఫిక్ రూల్స్ పాటించకపోడం మూలంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,ఫలితంగా నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహన చోదుకులు విధిగా హెల్మెట్‌ను ధరించాలని, కారు చోదకులు సీట్ బెల్ట్‌ను పెట్టుకోవాలన్నారు. సైబర్ నేరాలు అధికంగా కొనసాగుతున్నాయని, అందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసైతే భవిష్యత్తు నాశనం అవుతుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురై మరణించిన వారికి పోలీసు శాఖ తరఫున బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి, పట్టణ సిఐ శివలింగం, రూరల్ సిఐ జక్కుల హనుమంతు, పట్టణ ఎస్ఐ ఎం కాశీనాథ్, జహీరాబాద్ రూరల్, చిరాగ్‌పల్లి, హద్నూర్,, కోహీర్, ఝరాసంగం, రాయికోడ్ పోలీసు ఠాణాల ఎస్ఐలు వరప్రసాద్,

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్

రాజేందర్‌రెడ్డి, చల్లా రాజశేఖర్, సతీస్, సురేష్, ఎంవిఐ వెంకటయ్య, పోలీసు సిబ్బంది, ఆయా కళాశాలల విద్యార్థులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

మాఘ స్నానాలకు ముస్తాబైన ఏడుపాయల

మురుగునీటిలో భక్తులకు తప్పని పుణ్యస్నానాలు
-అరకొర పనులు-పట్టింపులేని అధికారులు
-లక్షలాధిగా భక్తులు వస్తారని అంచనా

పాపన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత సన్నిదిలో మాఘ అమావాస్యను పురష్కరించుకుని జాతర ఏర్పాట్లు అరకొర పనులుగా కొనసాగుతున్నాయి. మాఘ స్నానాల ఏర్పాట్లల ఏడుపాయల ఈఓ చంద్రశేఖర్ ఏర్పాట్లు చేయడంలో విఫలం అయ్యారు. బుధవారం నుంచి జరిగే మాఘ స్నానాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తే ఆస్కారాలు మెండుగా ఉన్నాయి . ప్రతి సంవత్సరం మాఘ స్నానాలకు ఆలయ అధికారులు సింగూరు ప్రాజెక్టు నుంచి నీటని విడుదల చేయించి ఘనపూర్ ఆనకట్టపై నుంచి నీరు పారుతూ మంజీరా పాయల ద్వార ఆలయ మందు నుంచే కాకుండా ఏడుపాయల్లో నలిచిన నీరు పారేలా చేస్తుండే వారు. ఫలితంగా పాయలతో పాటు చెక్ డ్యాం వద్ద నిలిచిన నీరు పారేలాచేస్తుండే వారు. దీంత పాయలతో పాటు చెక్ డ్యాం వద్ద నిలిచిన రంగు మారిన మురుగు నీరు వెళ్లి పోతుండేది. అయితే ఆలయ ఇంచార్జి ఇఓ ఏసీ చంద్రశేఖర్ మాత్రం జాతర పట్టింపు లేకుండా వ్యవహిరించడం మూలంగా భక్తులు మురుగునీటితో పుణ్యస్నానాలు ఆచరించక తప్పని దయనీయ స్థితి దాపురించిందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. జాతర ఉత్సవాలు ముంచుకొస్తున్నా ఆలయ ఈఓ చంద్రశేఖర్ మంగళవారం సాయంత్రం వరకు ఆలయానికి రాకపోవడం చూస్తుంటే ఈఓ పనితీరుపై ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మాఘ స్నానాలను పురష్కరించుకుని ఆలయానికి ఆయా ప్రాంతాలైన తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుంచి లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. మాఘ ఆమావాస్య పర్వదిన రోజున నది స్నానాలు చేస్తే మోక్షం లభిస్తుందని భక్తులు నమ్మకం.

పొంగిపొర్లుతున్న ఘనపూర్ ఆనకట్ట

ఏడుపాయ ఆలయ చెక్ డ్యాం, ఘనపూర్ ఆనకట్ట ప్రాంతాలలో భక్తులు స్నానాలు చేయడానికి షవర్ల ఏర్పాటుతో పాటు మహిళలు దస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులు అమ్మవారి దర్శనానికి విఐపి క్యూ లైన్‌తో పాటు సాధారణ క్యూలైన్ ఏర్పాట్లు చేశారు. ఆలయంలో రంగు రంగు విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తున్నారు. ఆలయానికి వాహనాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. నాగసాన్పల్లి వైపు నుంచి వచ్చే ప్రయాణీకుల కొరకు చెల్మెల కుంట వద్ద పార్కింగ్ ఏర్పాట్లు చేయగా పోతన్‌శెట్టిపల్లి వైపు నుంచి వచ్చే వారికి రెండో బ్రిడ్జి వైపు పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ పరసరాల్లో 231 మంది పోలీసులతో బందోబస్తును చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. భక్తుల పుణ్యస్నానాల కొరకు సింగూరు ప్రాజెక్టు నుంచి 0.035 టిఎంసీల నీటిని ఘనపూర్ ఆనకట్టకు విడుదల చేసి ఉన్నారు.

యుజిసి పే స్కేల్ అమలు చేయాలి

-నిరసన వ్యక్తం చేసిన ఒప్పంద అధ్యాపకులు

సుల్తాన్‌పూర్ జేఎన్టీయూలో నిరసన వ్యక్తం చేస్తున్నఅధ్యాపకులు

చౌటకూరు, జనవరి 28, ప్రభాతవార్త: యూజీసీ పే స్కేల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఒప్పంద అధ్యాపకులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణలోని 12 యూనివర్సిటీలలో 1445 మంది ఒప్పంద అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఒప్పంద అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నామని ఒప్పంద అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ జె సాయిచంద్ర తెలిపారు. ఉన్నత చదువులు చదివి యూనివర్సిటీనే నమ్ముకుని చాలి చాలని జాతానికి పని చేస్తూ కుటుంబాలను పోషిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే యూజీసీ పే స్కేల్‌ను అమలు పరిచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

గంగమ్మ తల్లికి బోనాల ఊరేగింపు

పాపన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పాపన్నపేటలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గంగమ్మ తల్లికి బోనాలను ఊరేగించారు. గ్రామానికి చెందిన భక్తులు ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి బోనాలు ఏర్పాటు చేసుకుని మాఘ అమావాస్యను పురష్కరించుకుని గ్రామ శివారులోని గంగమ్మ తల్లి ఆలయం వరకు బోనాల ఊరేగింపును డప్పు చప్పుళ్ల మద్య యువకుఉల డీజే స్టెప్పులతో పోతరాజుల విన్యాసాలతో భక్తి శ్రద్ధలతో ఉరేగించి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు.

ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

-జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్

పాపన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త: ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మల్లంపేట పాఠశాలను డిఈఓ రాధా కిషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా డీఈఓ రాధా కిషన్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి ప్రతి ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలల మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా!

జోగిపేట,జనవరి 28,ప్రభాతవార్త: మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తాజామాజీ వార్డు కౌన్సిలర్ పట్లోల్ల రేఖాప్రవీన్ పేర్కొన్నారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డుకు చెందిన వ్యాపారస్తులు, యువకులు, రైతులు,మహిళలు కౌన్సిలర్ పదవీకాలం మముగిసిన సందర్భంగా వార్డులో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేశానని, ఇకముందు కూడా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పదవికాలం ముగిసినంత మాత్రాన వార్డు సమస్యలను నిర్లక్ష్యం చేసేదిలేదన్నారు. తన పదవీకాలంలో అన్ని విధాల సహకారం అందించిన వార్డు ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రపు క్రిష్ణ,చిట్యాల మధు, శరత్‌బాబు, కొశికె రాజశేఖర్, ఆకుల నందు, అనిల్, కుమ్మరి భాస్కర్, వడ్ల మాణయ్య, శ్రీనివాస్, శ్రీశైలం, మల్లేశం, సుధాకర్, మోదిని రాజు, నాగరాజు, వినయ్, మహేష్, బాబ, చంధీ పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్‌గౌడ్ కు సన్మానం

నర్సాపూర్ జనవరి 28. ప్రభాతవార్త : నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ పదవీకాలం పూర్తయిన సందర్భంగా మున్సిపల్ అధికారులు ,మున్సిపల్ సిబ్బంది, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ఎల్లప్పుడు మీ మధ్యలో ఉంటూ నర్సాపూర్ పట్టణ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. ఇంకా ప్రజలకు సేవ చేసేందుకు ముందు ఉంటానని నా పైన ఉన్న ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ తెలిపారు.

బివిఆర్ఐటి లో విష్ణు వెంచర్ ల్యాబ్ ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ

నర్సాపూర్ జనవరి 28. ప్రభాతవార్త :నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో విష్ణు వెంచర్ ల్యాబ్ ఫౌండేషన్ ఇంక్యుబేషన్ సెంటర్ కోసం లోగోను ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి. విష్ణు రాజు, వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ , ప్రిన్సిపాల్, డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ కె లక్ష్మి ప్రసాద్, ఇన్నోవేషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం కె కౌశిక్, ఐఐసి సెల్ ఇంచార్జి డాక్టర్ పిచంద్రబాబు, ఇడిసి సెల్ ఇంచార్జి డాక్టర్ కె శ్రీనివాసరావు, అన్ని విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ యొక్క ఇన్నోవేషన్ సెల్ మరియు ఏఐసిటిఈ అందించిన ఐఐసీ ఇన్నోవేషన్ ర్యాంకింగ్స్‌లో ప్రతిష్టాత్మకమైన 4స్టార్ రేటింగ్‌ను సాధించినందుకు బివిఆర్ఐటి కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మిప్రసాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే,విద్యార్థులు మరియు అధ్యాపకులను ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్ కూడా అభినందించారు.

ఒంటెల్‌గడ్డ తండాలో పాత పంటల జాతర

ఒంటెల్‌గడ్డ తండాలో పాత పంటల జాతరను స్వాగతం పలుకుతున్న దృశ్యం

జహీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఒంటెల్‌గడ్డ తండాలో మంగళవారం డిడిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాత పంటల జాతరను నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న పాత పంటల జాతరను (అంతంగా పాతపంటల విత్తనాలతో అలంకరించిన ఎడ్ల బండ్లను) గ్రామ రైతులు స్వాగతం పలికారు. ఎడ్ల బండ్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలోని పురవీధుల గుండా కోలాటాలు అందుతూ జానపద గేయాలు ఆలిస్తూ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.

ఈ సందర్భంగా డిడిఎస్ బాధ్యులు ఎస్ నర్సింలు మాట్లాడుతూ పూర్వీకుల్లా తాము సైతం తమ వ్యవసాయ భూముల్లో పాత పంటలను (సజ్జ, రాగులు, రైతులు, పెసర కంది, జొన్న, ఆవాలు, కంది, మినుము తదితర) సాగు చేసుకోవాలని పాత పంటల ఆహారంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. పోషక విలువలు గల ఆహారంతో తినడంతోనే పూర్వీకులు ఆరోగ్యంగా ఉండగలిగారని, అందుకు తాము సైతం పాత పంటల ఆహారం తినిలని, అందుకు ప్రతి రైతు పాతపంటలను సాగు చేసుకోవాలని సూచించారు. డిడిఎస్ కెవికె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మేమలత మాట్లాడుతూ జొన్న రొట్టెలు తింటే శరీరంలో కొలెస్ట్రాల్ తగ్గిస్తుందని, డయాబెటిక్, బిపి రాకుండా తగ్గిస్తుందని గుర్తుచేశారు.

తైద అంబలిలో కాల్షియం ఎక్కువ ఉంటుందని అందుకు తైద అంబలి తాగాలని, సజ్జ రొట్టెలతో ఎముకలకు బలం వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిడిఎస్ మహిళా సంఘాల బాధ్యులు, డిడిఎష్ బాధ్యులు లాలిబాయి, చుక్కమ్మ, మోతిబాయి, జాతర కో-ఆర్డినేటర్లు వినయ్‌కుమార్, మంజుల, డిడిఎస్ సిబ్బంది జనరల్ నర్సమ్మ, చిన్న నర్సమ్మ, అనురాధ, విజయలక్ష్మి, చుక్కమ్మ, బాలయ్య, నర్సిములు, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కల్సిన కార్పొరేటర్ పుష్ప

: మెట్రోపాలిటన్ కమీషనర్‌ను కలుసుకున్న కార్పోరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, జనవరి 28, ప్రభాతవార్త: హైద్రాబాద్‌లోని హెచ్ఎంఇఏ మెట్రోపాలిటన్ కమీషనర్ సర్ఫరాజ్ ఆహ్మద్‌ను మంగళవారం రామచంద్రాపురం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మర్యాద పూర్వకంగా కార్యాలయంలో కలుసుకున్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీ సొసైటీ కార్యాలయం ఆవరణలో 3500 చెదరపు గజాల కాలనీ భూమి ఉందని, కాకతీయ నగర్ కాలనీ పరిసర కాలనీ వాసుల కోరిక మేరకు థీమ్ పార్క్‌గా ఆహ్లాదకరమైన పార్క్ నిర్మించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకుపోగా మంత్రి సూచన మేరకు కమీషనర్‌కు వినతి పత్రం అందచేశామని కార్పోరేటర్ పుష్పనగేష్ పేర్కొనగా కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు కార్పోరేటర్ పుష్పనగేష్ వివరించారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

పాపన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పాపన్నపేటలో మంగళవారం రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. పాపన్నపేటలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. సీనియర్ మెన్స్, సబ్‌జూనియర్ బాయ్స్ ఆండ్ గార్ల్స్‌లను ఎంపిక చేశారు. సీనియర్ మెన్స్ విభాగంలో ఆసిఫ్, నిఖిల్, రాకేష్,పవన్, మేఘరాజ్, సిద్ది రాములు, వికాస్, లోకేష్, నరేందర్ సాయి నిహాల్, చంటి, శివకుమార్, సమిత్ర, అశ్వినితో పాటు 36 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు పిడి రమేష్ పేర్కొన్నారు. కార్యక్రమానికి నరేందర్‌గౌడ్, సాయినాథ్‌రావు దాతలుగా వ్యవహరించగా అసోసియేషన్ సభ్యులు గోపాల్, కుమార్, రవి,శ్రీకాంత్, శివ, శశిలతో పాటు ముఖ్య అతిథులుగా ఎస్ శ్రీనివాస్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, మంల మాజీ విద్యాధికారి మోహన్‌రాజులు పాల్గొన్నారు.

మల్గిలో ఊరడమ్మ లక్ష్మీమాత బోనాలు

: మల్గిలో ఊరడమ్మ లక్ష్మీమాత బోనాల దృశ్యం

న్యాల్‌కల్, జనవరి 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్గి గ్రామంలో ఉరడమ్మ లక్ష్మీమాత బోనాల జాతరను మంగళవారం భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామతాజీమాజీ సర్పంచ్ జెట్గొండ మారుతి కురుమ,మాజీ ఎంపిటిసి సభ్యులు శివానంద శ్రీపతి, నాయకులు జగన్నాథ్, కొలన్ నర్సింహారెడ్డి, లక్ష్మీ మాత ఆలయ కమిటి సభ్యులు సిద్దారెడ్డి, భూమారెడ్డి విఠల్, రాజు, సంజురెడ్డి,భీమన్న, అర్జున్, యువ నాయకులు ప్రతాప్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, దత్తు, మారుతి, కృష్ణ, మహేష్, నగేష్, సునీల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గోసాయిపల్లిలో కాంగ్రెస్ నాయకుడి మృతి

సిర్గాపూర్, జనవరి 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని గోసాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగం నాగభూషణం మంగళవారం తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో అవస్థలు పడుతూ హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ మంగళవారం కానరాని లోకాలకు చేరిపోయారు. సంగం నాగభూషణం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని నాయకుఉ ఉప్పరి విఠల్ అన్నారు. నాగభూషణం మృతి పట్ల ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌లు ప్రగ

ధర్నాను విజయవంతం చేయాలి

జాలపల్లి గ్రామంలో వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న జెఏసి నాయకులు

ధూళిమిట్ట, జనవరి 28, ప్రభాతవార్త:
చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఈనెల 30న చేర్యాల పట్టణంలోని అంగడిబజార్‌లో జెఏసి అఖిలపక్షం అధ్వర్యంలో తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని రెవెన్యూ డివిజన్ జెఏసి ధూళిమిట్ట మండల అధ్యక్షుడు చొప్పరి సాగర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో జాలపల్లి గ్రామంలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ చొప్పరి వరలక్ష్మిసాగర్, సిపిఎం మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, గ్రామప్రజలు, యువకులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో...
ధూళిమిట్ట మండలకేంద్రంలోని జెఏసి నాయకులు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి విజయవంతంచేయాలని కోరారు. కార్యక్రమంలో నాచగోని వెంకట్ గౌడ్, బామండ్లపల్లి కృష్ణ, ముంగి శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, పర్శరాములు, మహేందర్‌రెడ్డి, రాజు, మల్లేశం, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ

-మండల వ్యవసాయశాఖ అధికారి బి.రామకృష్ణ

ధూళిమిట్ట (మద్దూరు), జనవరి 28, ప్రభాతవార్త:
మండలంలోని ధర్మారంగ్రామ రైతులఖాతాల్లో రైతుభరోసాపథకం కింద సోమవారం ప్రభుత్వం డబ్బులు జమచేసినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి బి.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈపథకం కింద 298 మంది రైతులు, 797.30 ఎకరాల భూమి, రూ.47,86,198 రైతు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయని రైతులు పెట్టుబడిసాయం కింద వాటిని ఉపయోగించుకోవచ్చునని తెలిపారు.

ఎంపిడివో కార్యాలయం కోసం భవనం పరిశీలన

భవనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడివో, అధికారులు

ధూళిమిట్ట, జనవరి 28, ప్రభాతవార్త:
గతంలో నూతనంగా ఏర్పాటైన మండలాల్లో మండలపరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల27న సంబంధిత అధికారులకు ఆదేశాలు జారిచేయడంతో అందులో భాగంగా మంగళవారం మద్దూరు మండలం ఎంపిడివో రాంమోహన్ ధూళిమిట్ట మండలకేంద్రంలో పర్యటించి నూతనభవనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు గ్రామసభ నిర్వహించి తదుపరి నిర్ణయం తీసుకోబడుతుందని తెలిపారు. ఆయనతో ఎంపివో వీరరాజు తదితరులు ఉన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సిఎం

-పార్టీ నాయకులు చంద్రం, అత్తు

సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

సిద్ధిపేట రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:
ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు ముందుకు సాగుతుందని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఒకేసారి నాలుగు సంక్షేమపథకాలను అమలుచేసినందుకు హర్షం వ్యక్తంచేస్తూ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు, రైతులకు, మహిళలకు సంక్షేమపథకాల అమలులో కాంగ్రెస్‌సర్కారు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఒకేసారి నాలుగుపథకాలను అమలుచేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 10యేండ్ల పాలనలో ఒక్కనిరుపేద కుటుంబానికి బిఆర్ఎస్‌సర్కారు రేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. సిఎం రేవంత్ రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమపథకాలను చూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. మరో 10యేండ్లు కాంగ్రెస్‌సర్కారు అధికారంలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు సాకి అనంద్, మధు, గాయాజుద్దీన్, అనిల్, అఖిల్ అహ్మద్, రాకేష్, సాయి, విజయ్, నజ్జు, ఫయాజ్ అహ్మద్, సాజిద్, పర్శి పాల్గొన్నారు.

మోడీ, సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం

నరేంద్రమోడీ, సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

కోహెడ, జనవరి 28, ప్రభాతవార్త:
మండలపరిధిలోని ఆయా గ్రామాలకు ఈజిఎస్ స్పెషల్ గ్రాంట్స్ కింద సిసి రోడ్ల నిర్మాణానికి రూ.2కోట్ల 20లక్షల నిధులు మంజూరు చేసిన ప్రధానమంత్రి మోడీ, కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటాలకు మంగళవారం బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. నిధులు మంజూరు చేయించిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్, నిధుల మంజూరుకు కృషిచేసిన ఖమ్మం వెంకటేషంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే బండి సంజయ్ చేతుల మీదుగా సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్, రజినీకాంత్‌రెడ్డి, తిరుపతి, శివకుమార్, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్, రాజు, సంపత్, అజయ్, అనిల్‌రెడ్డి, రాజు, లక్ష్మణ్, అరుణ్ పాల్గొన్నారు.

సిపిఎస్ అంతం పిఆర్‌టియు పంతం

కొండపాక, జనవరి 28, ప్రభాతవార్త:
సిపిఎస్ అంతం పిఆర్‌టియు పంతం అనే నినాదంతో రాష్ట్ర, జిల్లా కమిటీ పిలుపు మేరకు యుపిఎస్‌పథకాన్ని వ్యతిరేకిస్తూ, కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో పిఆర్‌టియు ఆధ్వర్యంలో తహసీల్దార్లకు ఆ సంఘం నాయకులు సోమవారం వినతిపత్రాలు అందించారు. ఈసందర్భంగా కుకునూరుపల్లిలో ఉపాధ్యాయులు కూరెళ్లి శ్రీనివాస్ రెడ్డి, కొండపాకలో నర్ర రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కే ంద్రప్రభుత్వం ఈసంవత్సరం ఎప్రిల్1నుండి ఏకీకృత పెన్షన్‌స్కీం అమలు చేస్తామంటుంద న్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కాంట్రీబ్యూటరీ విధానాన్ని (సిపిఎస్) యుపిఎస్‌కు కాకుండా సిపిఎస్‌ను రద్దుచేసి నేరుగా పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) అమలుచేయాలని కోరుతూ రాష్ట్రశాఖ



కుకునూరుపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న పిఆర్‌టియు నాయకులు

పిలుపుమేరకు కుకునూరుపల్లిలో తహసీ ల్దార్ మల్లికార్జున్‌రెడ్డికి, కొండపాకలో తహసీల్దార్ దిలిప్‌నాయక్‌కు మధ్యాహ్న భోజనవిరామ సమయంలో వినతిపత్రాలు అందించారు. కార్యక్రమాలో ప్రధానకార్యద్వర్శులు తిరుపతి, మహదేవ్ రాజు, వెంకటరమణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మద్దూరి రాజిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షులు పిస్క రవీందర్, బొడ శ్రీనివాస్, తిప్పని అశోక్ తదిత

సైబర్ నేరాలపట్ల అందరు అప్రమత్తంగా ఉండాలి

-టేక్మాల్ ఎయస్ఐ దయానంద్

సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

టేక్మాల్, జనవరి 28, ప్రభాతవార్త:
సైబర్ నేరాలపై ప్రజలందరు అవగాహన పెంచుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని టేక్మాల్ ఎయస్ఐ దయనంద్ అన్నారు, మంగళవారం టేక్మాల్‌లో సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుర్తుతెలియని దుండగులకు ఓటిపిలను చెప్పకుడదన్నారు. సైబర్‌నేరాలపై ప్రజలందరు అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా వాహనాలు నడపాలని, భద్రతే ముఖ్యం కావాలని అన్నారు. రోడ్డుప్రమాదాల నివారణపై, రోడ్డునిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌లేకుండా రోడ్డు పైకి రావద్దని, ప్రైవేటువాహనాలలో పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని మద్యంసేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం ప్రమాదకరమని, అత్యవసరమైతే వాహనాన్ని రోడ్డు పక్కకు నిలుపుకొని ఫోన్ మాట్లాడాలన్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఇందులో కానిస్టేబుళ్లు పోచయ్య, శ్రీనివాస్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి రైతులు, గ్రామస్థుల పాలాభిషేకం



సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు, గ్రామస్థులు

వెల్దుర్తి, జనవరి 28, ప్రభాతవార్త:
వెల్దుర్తిమండలం ధర్మారంగ్రామంలో రైతుభరోసా నిధులు విడుదలచేయడం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులు, గ్రామస్థులు పాలాభిషేకం నిర్వహించారు. ధర్మారం గ్రామంలో సంక్షేమపథకాలు అమలుకావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ లబ్దిదారులు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

నేడు బోడగట్టు, ఎల్లుపేటలో విద్యుత్ అంతరాయం

టేక్మాల్, జనవరి 28, ప్రభాతవార్త:
టేక్మాల్ మండలపరిధిలోని బోడగట్టు, ఎల్లుపేట్ సబ్‌స్టేషన్ పరిధిలోగల వారందరికి 29తేది బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మండలవిద్యుత్ ఎఈ ఉదయ్‌భాస్కర్ ఓప్రకటనలో తెలిపారు. విద్యుత్‌శాఖ సమ్మర్ యాక్షన్‌ప్లాన్‌లో భాగంగా టేక్మాల్ మండలం బోడగట్టు సబ్‌స్టేషన్లో పవర్ ట్రాన్స్ఫార్మర్‌స్థానంలో ఎల్లుపేట్‌లో పవర్‌ట్రాన్స్ఫార్మర్, బోడగట్టులోపవర్‌ట్రాన్స్ఫార్మర్‌ను ఎల్లుపేట్ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. మండలపరిధిలోని ఆయా గ్రామాలకు, వ్యవసాయ బోర్లకు ఉదయం 8గంటలనుండి సాయంత్రంవరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు విద్యుత్ వినియోగదారులందరు సహకరించాలన్నారు.

చిన్నకోడూరు తహశీల్దార్‌గా హరికిరణ్‌కుమార్

చిన్నకోడూరు, జనవరి 28, ప్రభాతవార్త:
చిన్నకోడూరు మండల తహసీల్దార్‌గా హరికిరణ్‌కుమార్ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన విజయలక్ష్మీ మహబూబ్‌నగర్‌కు బదిలీపై వెళ్లగా అమెస్థానంలో మిరుదొడ్డి తహశీల్దార్‌గా పనిచేసిన హరికిరణ్‌కుమార్ బదిలీపై చిన్నకోడూరుకు రావటం జరిగింది.

అదనపు కలెక్టర్‌ను కలిసిన మైనార్టీ నాయకులు

అదనపు కలెక్టర్‌ను సత్కరిస్తున్న మైనారిటీ నాయకులు

హుస్నాబాద్‌టౌన్, జనవరి28, ప్రభాతవార్త:
మున్సిపల్ పాలకవర్గం గడువు ఈనెల 26వ తేదీతో ముగియడంతో సోమవారం హుస్నాబాద్, సిద్ధిపేట, గజ్వేల్, చేర్యాల మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా సిద్ధిపేటజిల్లా అదనపుకలెక్టర్, రెవెన్యూ లోకల్‌బాడీస్ అబ్దుల్ అహ్మద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపాలిటీల స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన అదనపుకలెక్టర్ అహ్మద్‌ను హుస్నాబాద్‌కు చెందిన మైనార్టి, బిసి డిక్లరేషన్ డైరెక్టర్ ఎండి హస్సన్ మంగళవారం సిద్ధిపేట కలెక్టర్‌కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ జామామసీద్ సహాయకార్యదర్శి ఎండి సాజిద్, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎండిషబ్బీర్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అయూబ్, ఎండి షాదుల్లాతో పాటు తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమమే సర్కారు ధ్యేయం

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, జనవరి 28, ప్రభాతవార్త:
అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు పనిచేస్తుందని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ అన్నారు. మంగళవారం చిన్నకోడూరు మండలకేంద్రంలోని అంబేద్కర్‌సర్కిల్ ఎదుట రైతులకు రైతు భరోసా నిధులు విడుదలచేయడంతో మీసం మహేందర్ ఆధ్వర్యంలో సిఎం, మంత్రులు నాగేశ్వర్‌రావు, దామోదర రాజనరసింహ, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌గౌడ్, టిపిసిసి వర్కింగ్‌ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సిఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ రైతుభరోసా డబ్బులు వేశారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీలను తుచ తప్పకుండా అమలుచేయడం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనర్హులకు, బడాబాబులకు రైతు భరోసా ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీని మరింత పటిష్టం చేయడానికి సైనికుల్లా పని చేద్దామన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు పర్శరాములు, రాజు, పొన్నాల రాజేష్, పాకాల భూపతిరెడ్డి, సింగిరాల రాజు, గుండు వెంకట్, పుచ్చాకాయల వెంకటరెడ్డి, బర్ల స్వామి, కొలను గణేష్, మహేందర్, మంద శ్రీకాంత్, గుడుమల్ల మల్లేశం, తిరుపతిరెడ్డి, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్ఠకు ఎస్ఐకు ఆహ్వానపత్రిక

కొల్చారం, జనవరి 28, ప్రభాతవార్త:
కొల్చారం మండలపరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మదేవి విగ్రహ ధ్వజస్తంభం ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరుకావాలని కొల్చారంమండల ఎస్ఐ మహమ్మద్ గౌస్‌ను మంగళవారం గౌడసంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి ఆహ్వానపత్రిని అందజేశారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మాజీ సర్పంచ్ కొమ్ముల యాదాగౌడ్, రాజాగౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

కన్నులపండుగలా శివపార్వతుల కల్యాణం



దుద్దెడలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

కొండపాక, జనవరి 28, ప్రభాతవార్త:
కల్యాణం కమనీయం శివపార్వతుల కల్యాణం లోకానికి శుభ కార్యం అంటు శివ పంచాక్షరీ మంత్రాల మధ్య శ్రీ స్వయంభూ శంభు దేవుని పార్వతి దేవీల పరిణయం బ్రహోత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఘనంగా జరిపించారు. కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో కొలువైన పురాతన శైవ క్షేత్రం శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర అలయ వార్షిక బ్రహోత్సవాల్లో మూడవ రోజు ఉదయం శివ పార్వతుల .ఉత్సవ విగ్రహాలను స్థానిక హనుమన్ దేవాలయం నుండి మేళ తాళలతో తీసుకొని వస్తు ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తు కల్యాణ పండపంకు తీసుకువచ్చారు. కల్యాణం కన్నుల పండుగల నిర్వహించారు. స్వామి వారి తరపున బండి కీర్తి-మాధవరెడ్డి వ్యవహరించగా, అమ్మవారి తరపున సికింద్రాబాద్‌కు చెందిన నీలిమ-మహేష్ దంపతులు కన్యాదానం చేశారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవాలయం ట్రస్ట్ సభులు అన్ని ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా కల్యాణనికి వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహోత్సవాలకు సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హన్నీరు హరీష్‌రావు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి,గజ్వెల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి చైర్మన్ తూంకుంటా నర్సారెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధకిషన్‌శర్మ తదితర ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు. రాత్రి రథోత్సవం కన్నుల పండుగాల సాగింది. కార్యక్రమంలో సికింద్రాబాద్‌కు చెందిన దాతలు ఉప్పల రాధ, పద్మ, శ్రీనివాస్, అలయ ట్రస్ట్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, సభ్యులు తాజా మాజీ సర్పంచ్ అరేపల్లి మహదేవ్, పెద్దంకుల శ్రీనివాస్, మంచాల చిన్న శ్రీనివాస్, నూనె కుమార్, వడ్డకొండ శ్రీనివాస్, గోనే శ్రీనివాస్, దేశాయ్‌రెడ్డి, అమిరిశెట్టి వేంకటేశం, మంచాల కృష్ణమూర్తి, పెద్ది నర్సయ , అనంతుల నరేందర్, కాట రమేష్, రాజయ్య, భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

పశు, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

బెజ్జంకి, జనవరి 28, ప్రభాతవార్త:
మండలపరిధిలోని రాంసాగర్‌గ్రామంలో పశుగ్రామీణసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలోని పశువులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ దినేస్‌రెడ్డి మాట్లాడుతూ పశువులకు గర్భకోశవ్యాధుల చికిత్స, చూడి పరీక్షలు, దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామంలో అధిక పాల ఉత్పత్తి చేస్తున్న ఇరువురు పాడి రైతులకు సంస్థ ఆధ్వర్యంలో పాల క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విఎ రఘునాథం, గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాంరెడ్డి, అటెండర్ నర్సింహులు, గోపాలమిత్ర సతీష్ గౌడ్, భూపతి, లక్ష్మయ్య, పాడి రైతులు పాల్గొన్నారు.

గౌడజన హక్కుల పోరాటసమితి

కొమురవెల్లి,జనవరి 28, ప్రభాతవార్త:
మండలపరిధిలోని రాసులాబాద్‌గ్రామ శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో మంగళవారం గౌడజన హక్కుల పోరాటసమితి మోకు దెబ్బ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి ప్రతినిధులు స్వామిగౌడ్, రేఖగౌడ్, మెరుగు కృష్ణగౌడ్, ముత్యం విజయ్‌కుమార్‌గౌడ్, రమేష్‌గౌడ్, ప్రశాంత్, సత్తయ్య, కనకయ్య, పర్శరాములు, అశోక్, ఎల్లయ్య, యాదయ్య, శ్రీనివాస్, వెంకటేశం, కృష్ణ, భానుచందర్, చింటూ, గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని కేంద్రమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు

హుస్నాబాద్ రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:
ప్రజా యుద్ధనౌక గద్దర్‌పై కేంద్ర సహాయమంత్రి,కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో అఖిలపక్ష నాయకులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా గద్దర్‌ను అవమాన పరచేలా మాట్లాడిన బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జిల్లాగ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ ప్రజల సమస్యలను జానపద గేయరూపంలో గళమెత్తి పాడిన గద్దర్‌కు పద్మశ్రీ పురస్కారం అందించాలని రాష్ట్రప్రభుత్వం సిఫారసు చేయడం సముచితమైందనేనన్నారు. ప్రభుత్వ సిఫారసు మేరకు ఆయనకు పద్మశ్రీ ఇవ్వకపోగా బాధ్యతగలపదవిలో ఉన్న బండి సంజయ్ అవార్డులు తన ఇంట్లో నుండి ఇస్తున్నట్లు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలుచేసిన బండి సంజయ్‌ని కేంద్ర ప్రభుత్వం కేంద్రమంత్రి పదవినుండి బర్తరఫ్ చేయడంతోపాటు గతంలో కూడా అనేకసార్లు బండి చేసిన వివాదాస్పదవ్యాఖ్యలపై కేంద్రప్రభుత్వం, ప్రధాని మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, జాయింట్ యాక్షన్ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, జెఏసి కోఆర్డినేటర్ మ్యాకల వీరన్నయాదవ్, దేగల సారయ్య, నాయకులు మార్క అనిల్‌గౌడ్, శ్రీనివాస్, వెన్న రాజు, పచ్చిమట్ల శ్రీకాంత్, శ్రీనివాస్, లక్ష్మి, పున్న సది, కైలునాయక్, కొమురయ్య, బూరుగు కిష్టస్వామి, కోమటి సత్యనారాయణ, విశ్వతేజతోపాటు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి చట్టపరమైన అవగాహన

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నంగునూర్, జనవరి 28, ప్రభాతవార్త:
సమస్యల పరిష్కరించుకోవడానికి న్యాయం కోసం పోరాడడానికి ప్రతి ఒక్కరూ చట్టపరమైన అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని జిల్లా లీగల్ అథారిటీ సర్వీసెస్ సెక్రెటరీ స్వాతిరెడ్డి సూచించారు. నంగునూర్ మండలపరిధిలోని నర్మెట కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు చట్టపరంగా పొందే హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన కల్పించారు. అమ్మాయిలను ఎవరైనా అవహేళనచేసినా, ఏ విధమైన ఇబ్బందులకు గురిచేసినా, ఎలాంటిసమస్య ఉన్నా పోలీసులకు గానీ, న్యాయసేవనుగానీ వెంటనే సంప్రతించాలన్నారు. చట్టాలపై అవగాహన ఉన్న సమాజం శాంతియుతంగా ఉండడంతోపాటు అభివృద్ధి చెందుతుందన్నారు. చదువుకునేసమయంలో చెడువ్యసనాలకు బానిసలు కావొద్దని, విద్యార్థిదశ ఎంతోకీలకమని కష్టపడి చదువుకోవాలన్నారు. సైబర్‌నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రూరల్ సిఐ శ్రీను తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎం,డి,ఆసిఫ్, మాజీఎంపిటిసి బాబు, న్యాయవాది ఆత్మరాములు, ఆధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సహాయం

చిన్నశంకరంపేట, జనవరి 28, ప్రభాతవార్త:
మండలపరిధి కొర్విపల్లి పంచాయతీ మెగ్యాతండాకు చెందిన నేనావత్ బుజ్జి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. మంగళవారం కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తిగల రామచంద్రం, గ్రామ అధ్యక్షుడు నర్సింలు 50కిలోల బియ్యంతోపాటు నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పొలంలో బోర్లపడి వ్యక్తి మృతి

వెల్దుర్తి, జనవరి 28, ప్రభాతవార్త:
మాసాయిపేట మండలం హకీంపేట గ్రామానికి చెందిన పత్తి చేతన్ కుమార్ (35) మంగళవారం ఉదయం పొలంలో నీళ్లు చూసివస్తా అని చెప్పి ఇంటినుండి వెళ్ళి, తిరిగి రాకపోయేసరికి చేతన్‌కుమార్ భార్య రజిత, అతని తమ్ముడు వెంకటేష్‌లు పొలందగ్గర వెతకగా పొలంలో బోర్లపడి చనిపోయి ఉన్నాడని ఫిర్యాదు చేయగా కేస్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.